# గొప్పతనం

పూర్వం ఒక రాజు వుండేవాడు. అతడొకనాడు మారు వేషంతో వేటకు వెళ్ళాడు. అలా తిరుగుతూండగా, ఒక పొలంలో గొల్లపిల్లవాడెంతో సంతోషంగా పాట పాడుకుంటూ, గంతులు వేస్తూ గొఱ్ఱెలను మేపుకోవడం కంట బడింది. రాజుకి వాడి ఆనందం చూస్తే ఆశ్చర్యంతో పాటు కాస్త అసూయ కూడా వేసింది. వాడికి ఒంటినిండా గుడ్డయినా లేదు, గోచిమాత్రం పెట్టుకున్నాడు. అంత బీదవాడు పంచభక్ష్య పరమాన్నాలతో భోజనం చేయగలడా? మరి వాడి అంతులేని ఆనందం దేనికో అంతుబట్టక రాజు వాడి దగ్గరకు వెళ్ళాడు. "గొల్లవాడా! నువ్వింత సంతోషంగా ఎందుకున్నావ్" అని అడిగేడు. ఆ గొల్లవాడికి మారువేషంలో వున్నది రాజుగారని తెలియదు. గొల్లవాడు నిర్లక్ష్యంగా "ఏం! రాజే నాకంటే గొప్పవాడు కానప్పుడు నేను సంతోషంగా ఎందుకుండగూడదూ?" అని ఎదురు ప్రశ్న వేశాడు.

దీనికి రాజు మరింత తికమక పడ్డాడు "నిజంగా నా! రాజు

మందరపు పద్మ, లలిత

కంటె నువ్వేలా గొప్పవాడివి? నీకేమైనా మడిమాన్యాలున్నాయా?" అన్నాడు ఆశ్చర్యపోతూ.

గొల్లపిల్లవాడు ఫక్కున నవ్వాడు. "మడిమాన్యాలెందుకు? ఈ నీలి ఆకాశంలో ప్రకాశించే సూర్యుడు రాజుగారి కెంత కాంతి నిస్తున్నాడో, నాకూ అంతే యిస్తున్నాడు చంద్రుడు వెన్నెల నిస్తున్నాడు. చుట్టుపట్లవున్న చెట్లూ చేమలూ, నదులూ పర్వతాలు చక్కని ప్రకృతి సౌందర్యాన్ని నాకందిస్తున్నాయి గలగల పారేటి సెలయేరులు తియ్యటి నీటిని త్రాగటాని కందిస్తున్నాయి. ప్రతిరోజూ తినటాని కేదో యింత వున్నది. నాకు సరిపడిన గుడ్డలు వున్నాయి. నాకు కావలసిన డబ్బు నేను సంపాదించుకోగలను. రాజుకుండే రాజ్యభారం నాకు లేదు. అందుకే నేనింత సంతోషంతో నిర్విచారంగా వున్నాను మీరిప్పుడు చెప్పండి— రాజుగారికి నాకంటె ఎక్కువ ఏమున్నాయో!" అని ప్రశ్న వేశాడు గొల్లవాడు.

రాజుగారి ముఖం గొల్లవాడి అమాయకమైన ఆనందానికి సంతోషంతో వికసించింది. గొల్లవాడితో "నాయనా! నువ్వు చెప్పింది అక్షరాలా నిజం. రాజుకంటె నువ్వే గొప్పవాడివి. ఆ సంగతి రాజే నీతో స్వయంగా చెప్పాడని నువ్వు ప్రజలకు చెప్పవచ్చు" అని గిఱ్ఱున గుఱ్ఱమెక్కి వెళ్ళిపోయాడు. తానింతవరకూ మాట్లాడింది రాజుతోనని తెలిసికొని, గొల్లపిల్లవాడు స్తబ్ధుడయ్యాడు. ★

పేకలను
ఉత్పత్తి చేయుటలో ఇండియాలో పెద్ద సంస్థ
అందరిజేబులకు సరిపోయే పలు రకాలు

ఆకర్షణీయమైన అనేకనమూనాల్లో దొరకును
సాంపుల్సుకు వ్రాయండి!
POPULAR FINE ART LITHO WORKS
SURVODAY MILL COMPOUND, TARDEO, BOMBAY-7.